
Title Ref. No. 1368574

NARAYANA
SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం




ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 10 / సంచిక : 3 / అక్టోబర్ - 2022 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం



న్యూరో సర్జరీ విభాగం

## టెక్నాలజీలోనూ... సేవా చికిత్సలలోనూ... ఎన్నో మైలురాళ్ళను దాటాం...

## ప్రశంసలు అందుకుంటూ వైద్య రంగంలో ప్రముఖంగా నిలిచాం...







డా॥ జి. విద్యా సాగర్
M.S., M.Ch.
ఎండోస్కోపిక్ న్యూరో సర్జన్,
న్యూరో సర్జరీ విభాగం

డా॥ ఎన్.ఎ. సాయికిరణ్
M.S., M.Ch.
సెరిబ్రోవాస్క్యులర్,
స్కల్ బేస్ & కాంప్లెక్స్ స్పైన్ సర్జన్
న్యూరో సర్జరీ విభాగం

"నారాయణ న్యూరోసర్జరీ విభాగం నందు 2016 నుంచి అత్యాధునిక వైద్యపరికరాలతో Intracranial ఎన్యురిజం క్లిప్పింగ్, కాంప్లెక్స్ స్పైన్ సర్జరీ (Craniovertebral Junction Anomaly, Transpedicular Corpectomy) ఎండోస్కోపి స్కల్ బేస్ సర్జరీ, ఎపిలెప్సీ సర్జరీ వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి. గత ఏడు సంవత్సరాలలో 6000కు పైగా మెదడు, వెన్నుపూసకు సంబంధించిన శస్త్రచికిత్సలు నారాయణ న్యూరోసర్జరీ విభాగం నందు డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా అత్యాధునిక వైద్య పరికరాలతో ఉచితంగా నిర్వహించబడుతున్నాయి. నారాయణ న్యూరోసర్జరీ విభాగంలో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలు దేశంలో అతి కొద్ది ఇన్‌స్టిట్యూట్‌లలో మాత్రమే ఉన్నాయి. క్లిష్టమైన మెదడు, వెన్నుపూస శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు వీలుగా న్యూరో అనస్థీషియా బృందం నిత్య పర్యవేక్షణలో 25 పడకల న్యూరోసర్జరీ ఐ.సి.యు కూడా నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంది. క్లిష్టమైన మెదడు, వెన్నుపూస శస్త్రచికిత్సలకోసం మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి నారాయణ న్యూరోసర్జరీ విభాగానికి వస్తున్నారు."

## న్యూరోసర్జరీ విభాగంలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలు

### Leica OH6 Microscope

న్యూరోసర్జరీ ఆపరేషన్లలో మైక్రోస్కోప్ చాలా కీలకం. క్లిష్టమైన ఎన్యురిజంలు, ఏవీఎంలు, స్కల్‌బేస్ ట్యూమర్స్, బ్రెయిన్ స్టెమ్ ట్యూమర్స్



వంటి సమస్యలకు శస్త్రచికిత్సలలో ఈ అత్యాధునిక Leica OH6 Microscope ఎంతో ఉపయోగపడుతుంది. ఈ మైక్రోస్కోప్‌లో ఉన్న ఇండోసైనిన్ గ్రీన్ వీడియో యాంజియోగ్రఫీ (ICG-VA) సదుపాయంతో ఎన్యురిజం క్లిప్పింగ్ తరువాత మెదడు యొక్క రక్త నాళములో రక్త ప్రసరణ సరిగా ఉన్నదా లేదా అని నిర్ధారించుకోవచ్చు. శస్త్రచికిత్స సమయంలోనే ఎన్యురిజం క్లిప్పింగ్ విజయవంతంగా జరిగిందా లేదా అని నిర్ధారించుకునే అవకాశం ఉంటుంది. ఇంట్రాక్రేనియల్, ఎక్స్ట్రాక్రేనియల్ బైపాస్ సర్జరీలు వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలలో ICG-VA చాలా ఉపయోగపడుతుంది. ఈ మైక్రోస్కోప్ లో ఉన్న 400 వాట్ లాంప్ సహాయంతో అతి సూక్ష్మమైన రక్తనాళములను, నరములను స్పష్టముగా చూసి శస్త్రచికిత్స సురక్షితముగాచేసే అవకాశము ఉంటుంది.

### Medtronic S7 Neuronavigation system

న్యూరోనావిగేషన్ సిస్టమ్ ద్వారా మెదడులో కణితి ఉన్న ప్రదేశాన్ని ఖచ్చితంగా నిర్ధారించే అవకాశం ఉ



ంటుంది. ఈ నావిగేషన్ సిస్టమ్ మొబైల్ లో ఉండే GPS System లాగా పనిచేస్తుంది. శస్త్రచికిత్స సమయంలో క్లిష్టమైన రక్తనాళములు, నరములు ఎంత దూరంలో ఉన్నాయో నిరంతరం తెలుసుకుంటూ, వాటికి ఏ ఇబ్బంది కలగకుండా శస్త్రచికిత్స సురక్షితంగా నిర్వహించే అవకాశం ఉంటుంది. చిన్న గాటుతో Key hole, minimally invasive surgeries చెయ్యడానికి ఎంతో ఉపయోగపడుతుంది


### Hitachi Aloka Prosound Alpha 7 Intraoperative USG



ఇంట్రా ఆపరేటివ్ అల్ట్రా సౌండ్ మెదడులో కణితిని గుర్తించడానికి ఉపయోగపడుతుంది. కణితిని తొలగించిన తరువాత పూర్తిగా తొలగించామా లేదా శస్త్రచికిత్స సమయంలోనే నిర్ధారించు కోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది.

### Medtronic NIM Eclipse 32 Channel intraoperative neurophysiological monitor

కల్ మానిటర్ సహాయంతో క్లిష్టమైన న్యూరోసర్జరీ తరువాత వచ్చే న్యూరలాజికల్ డెఫిసిట్స్ (చేతులు, కాళ్లు చచ్చుబడిపోవటం, ఫేషియల్ పాల్సీ) ని చాలా వరకు నివారించే అవకాశం ఉంది. ట్రాన్స్‌క్రేనియాల్ మోటార్ ఎవోక్డ్ పొటెన్షియల్ (Tc MEPs) / సొమాటోసెన్సరీ ఎవోక్డ్ పొటెన్షియల్ (SSEPs)



మానిటరింగ్ సహాయంతో క్లిష్టమైన సీవీ జంక్షన్ ఎనామలీ, బ్రెయిన్ స్టెమ్ ట్యూమర్స్ వంటి సమస్యలకు శస్త్రచికిత్సలు సురక్షితంగా నిర్వహించవచ్చు. స్కల్‌బేస్ ట్యూమర్స్ లో క్రేనియాల్ నర్వ్ మానిటరింగ్ ద్వారా ఆపరేషన్ తరువాత వచ్చే ఫేషియల్ పాల్సీ వంటి కాంప్లికేషన్స్‌ను నివారించ వచ్చు. మోటార్ మరియు స్పీచ్ ఏరియాకు దగ్గరగా ఉన్న కణితిని ఎవాక్ క్రేనియాటమీ ద్వారా తొలగించు సమయంలో మోటార్ మరియు స్పీచ్ మ్యాపింగ్ ద్వారా ఆపరేషన్ తరువాత వచ్చే పక్షవాతము (hemiparesis), మాట తడబడ టము (dysphasia) వంటి కాంప్లికేషన్స్‌ను నివారించవచ్చును.

### Soering Sonoca 300 CUSA



మెదడులో కణితికి దగ్గరగా ఉన్న రక్తనాళములు, నరములకు ఇబ్బంది కలగకుండా కణితిని తొలగించుటకు ఉపయోగపడుతుంది. బోన్ క్యూసా క్లిష్టమైన స్పైన్ మరియు స్కల్‌బేస్ శస్త్రచికిత్సలలో ఎంతో ఉపయోగపడుతంది.

### Karl Storz neuro, skull base and spine endoscopy set

పిట్యూటరీ ఎడినోమాన్ వంటి స్కల్‌బేస్ ట్యూమర్స్‌ను ముక్కు ద్వారా తొలగించుటకు ఉపయోగపడు

తరువాయి 2వ పేజీలో...

2వ పేజీలో... నర్సుల సేవలు కొత్తబలగం
3వ పేజీలో... ఆస్తమా పై ఆధిపత్యం అలర్జీనా.. అశ్రద్ధవద్దు
4వ పేజీలో... వ్యాధినిరోదక శక్తి పెంచండి
5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం స్పందన
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

*1వ పేజీ తరువాయి*

## ప్రశంసలు అందుకుంటూ వైద్య రంగంలో ప్రముఖంగా నిలిచాం...

తుంది. లంబార్ డిస్కెక్టమీ వంటి స్పైన్ ఆపరేషన్‌లు చిన్న గాటు (Key



Hole) ద్వారా చేయుటకు ఉపయోగపడు తుంది. హైడ్రోసెఫలస్, ఇంట్రావెం ట్రిక్యులర్ ట్యూమర్స్ వంటి సమస్యలకు శస్త్ర చికిత్సలలో ఎండోస్కోప్ చాలా కీలకము.

### Stryker Sumex and Medtronic Legend drills

75000 Rotations/Min ఉండే ఈ హైస్పీడ్ డ్రిల్స్ మెదడు, వెన్నుపూస శస్త్రచికిత్సలు నిర్వహించేటప్పుడు





ఎముకను సురక్షితంగా తొలగించుటకు (Bone Removal) ఉపయోగపడుతాయి.

### Philips FD 20 Allura clarity Neuro Cathlab

3D Rotational Angiogram, Xper CT, 3D Road Map, Stent Boost మొదలగు అత్యాధునిక సాఫ్ట్‌వేర్ ఉన్న హై ఎండ్ న్యూరో



Cath lab సహాయంతో ఎన్యురిజం కాయిలింగ్, కెరోటిడ్ స్టెంటింగ్, ఎండోవాస్క్యులర్ రివాస్కులరైజేషన్, ట్యూమర్స్/ఏవిఎం ఎంబోలైజేషన్ వంటి క్లిష్టమైన న్యూరోఇంటర్ వెన్షన్స్ చేసే సదుపాయం ఉంది.

### Ultra modern operation theatres with laminar flow



### Dedicated Neuro surgery ICU



లామినర్ ఫ్లో ఉండే న్యూరోసర్జరీ ఆపరేషన్ థియేటర్లు, న్యూరో ఎనస్థటిస్ట్‌ల నిరంతర పర్యవేక్షణలో ఉండే 25 పడకల న్యూరోసర్జరీ ఐసియూ సదుపాయం ఉండటంతో అన్ని క్లిష్టమైన న్యూరోసర్జరీ శస్త్ర చికిత్సలు నారాయణ హాస్పిటల్‌లో విజయవంతంగా జరుగుతున్నవి.

# ఆత్మీయంగా పలుకరిస్తూ... చిరునవ్వులతో సేవలందిస్తూ...

ఆధునిక వైద్య విజ్ఞానానికి నర్సింగ్ సేవలు కూడా ఆధునీకరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఇప్పటికే పాశ్చాత్య దేశాల్లో ఆవిధంగా ఆధునిక నర్సింగ్ సేవలతో రోగులకు సేవలందిస్తున్నారన్నారు. నర్సింగ్ సేవలలో ఆధునీకరణతోపాటు రోగి భద్రత, ఆరోగ్య పరిరక్షణ తదితరాలు



ఎంతో ప్రాముఖ్యమైనవి, ఈ డిజిటల్ ప్రపంచంలో మారుతున్న జీవనశైలిలో అనేక రకాల సరికొత్త వ్యాధులను ఈ ప్రపంచం చూస్తోంది. అందుకని ఈ ప్రపంచస్థాయి సదస్సు ద్వారా ముఖ్యంగా భారతీయ నర్సింగ్ సేవలను ఆధునీకరించి, కేవలం వైద్యుల సూచనలు, సలహాలు పాటించడమే కాకుండా టెలి నర్సింగ్ విధానం ద్వారా రోగికి త్వరగా కోలుకునేలా సేవలందించే ప్రక్రియను ఈ సదస్సులో వక్తలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. మరియు కొన్ని రకాల వ్యాధులకు ప్రత్యక్షంగా నర్సింగ్ సేవలపై ప్రత్యేక అవగాహన కూడా కల్పించడం జరిగింది. ఇందుకోసం ప్రపంచ వ్యాప్తంగా నర్సింగ్ సేవలలో ప్రత్యేక గుర్తింపుని కలిగిన అనేక మంది నర్సింగ్ సిబ్బంది, ఈ సదస్సులో పాల్గొన్న నర్సులకు ఈ ఆధునిక పద్ధతులను ఒక ప్రత్యేక డెమో ద్వారా తెలియజేశారు.

రెండు రోజులపాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సులో ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డా॥ బి. వల్లీ గారు, తమిళనాడు నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డా॥ అని గ్రేస్ కళైమతి గార్లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. భారతదేశం తోపాటు ఇతర దేశాలకు చెందిన 800 మంది నర్సింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ముఖ్యంగా నర్సింగ్ లీడర్స్‌గా ప్రపంచస్థాయి గుర్తింపు కలిగిన 40 మంది ఈ సదస్సులో పాల్గొనడం విశేషం.

2030 నాటికి ఆధునాతన టెక్నాలజీతో ఆధునిక నర్సింగ్ సేవలు ప్రజలకు అందేలా ఒక ప్రత్యేక ప్రమాణాన్ని (హై టెక్ టు హై టచ్) ఈ సదస్సులో నినాదించారు.

మన ప్రభుత్వం ప్రజలకు వారి గడప వద్దకే వైద్య సేవలు అందించే విధంగా రూపొందించిన కార్యక్రమానికి ఆధునిక నర్సింగ్ సేవల ద్వారా సాధారణ వ్యాధులతోపాటు వారి యొక్క ఆరోగ్య భద్రతకు, ఆహారపు అలవాట్లను, పరిశుభ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అర్ధమయ్యే రీతిలో వివరించే విధంగా సదస్సులో పాల్గొన్న వక్తలు తమతమ ప్రసంగాల ద్వారా తెలియజేశారు. నారాయణ నర్సింగ్ కళాశాల డీన్ డా॥ ఎస్. ఇందర నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో Narayana Academy of Higher Education Registrar డా॥ సర్వేపల్లి విజయకుమార్, నారాయణ మెడికల్ కళాశాల డీన్ డా॥ ఎస్.పి రావ్, నారాయణ డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ అజయ్‌రెజినాల్డ్, నారాయణ హాస్పిటల్ ఆపరేషన్స్ హెడ్ శ్రీ రామారావు, నారాయణ డెంటల్ కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ నువ్వుల శివకుమార్, Director of SFNP Mr. Siddth Kumar Chhajer, నారాయణ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వైస్ ప్రిన్సిపాల్ డా॥ వి.కుమారి, ప్రొఫెసర్ బి. వనజ



కుమారి, నారాయణ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ IQAC కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎ.లత, నారాయణ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ రీసెర్చ్ హెడ్ ఆర్.టి గిరిజరాణి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బలగం...!

**వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధి గ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిపిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..**



**డా॥ మాగంటి యమున**
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం



**డా॥ జి. శ్రీనివాస్**
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం



**డా॥ పి. శృతి**
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం



**డా॥ జి. భరత్**
సీనియర్ రెసిడెంట్
జనరల్ సర్జరీ విభాగం



**డా॥ షేక్ జరీనా**
సీనియర్ రెసిడెంట్
జనరల్ సర్జరీ విభాగం



**డా॥ ఎ. లక్ష్మీ మౌనిక**
సీనియర్ రెసిడెంట్
కాన్పులు & గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం



**డా॥ ఆర్. ఉషాకిరణ్**
సీనియర్ రెసిడెంట్
కంటి వ్యాధుల చికిత్సా విభాగం



**డా॥ ఆర్. వెంకట సాయి చరణ్**
సీనియర్ రెసిడెంట్
కీళ్లు, ఎముకల వ్యాధుల చికిత్సా విభాగం



**డా॥ ఎమ్. జునైద్ హది**
సీనియర్ రెసిడెంట్
చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం



**డా॥ పి. మౌనిక**
సీనియర్ రెసిడెంట్
పల్మనాలజి విభాగం

# "ఆస్తమా" పై ఆదిపత్యం మీదే కావొచ్చు....





డా॥ కె. కళ్యాణి
ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం

## ఆస్తమా ఎందుకు వస్తుంది?

ఆస్తమా వ్యాధి ఎలర్జీకి సంబంధించినది. ఇలాంటి వారిలో వ్యాధినిరోధకశక్తిని కలిగించే... యాంటీబాడీ ఎక్కువగా ఉంటుంది. ఇది వంశపారంపర్యంగా సం(క్రమించవచ్చు. దీనినే ఎటోపి అంటారు. అయితే ఎటోపి లక్షణం ఉండే అందరిలో ఎలర్జీగానీ, ఆస్తమా కానీ రావాలని లేదు. అలాగే ఎటోపి లక్షణం లేని కొంతమందిలో కూడా ఈ జబ్బు రావచ్చు. శరీరానికి సరిపడని యాంటిజెన్‌లు శరీరంలోకి ప్రవేశించినపుడు ఈ వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉండే యాంటిబాడీ వెలుపడి శరీరాన్ని రక్షించే యత్నం చేస్తాయి. ఈ ప్రక్రియలో కణాల నుండి ఉత్పత్తి అయ్యే వివిధ రసాయనాల వల్ల శ్వాసనాళాల్లో శ్లేష్మం జమ అవటం, తద్వారా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. దీని వల్ల దగ్గు, ఆయాసం, పిల్లికూత, ఛాతివట్టేసినట్టు ఉండటం జరుగుతుంది. ఈ లక్షణాలతోపాటు కొంత మందిలో తరచుగా తుమ్ములు, ముక్కుదిబ్బడేయడం, నీరు కారటం, కంట్లో దురద, చర్మంపై దద్దుర్లు ఎలర్జిక్ డెర్మటైటిస్, ఎక్జిమా లాంటి చర్మవ్యాధులు వస్తాయి. అయితే ఎలర్జీ వల్ల వచ్చే ఈ వ్యాధులన్నీ ఒకరిలోనే కనిపించవచ్చు. లేదా ఒకటి రెండు లక్షణాలు మాత్రమే ఉండవచ్చు.

## ఆస్తమా వేటి వలన వస్తుంది ?

సాధారణంగా దుమ్ము, ధూళి, డస్ట్‌మైట్, పుప్పొడి, పొగ, చలిగాలి, వైరస్, ఉద్వేగం మొదలైనటువంటి వాటి వలన ఆస్తమా వస్తుంది. శ్వాసనాళాల్లోకి నేరుగా వెళ్లే ఏరో ఎలర్జెన్స్ ఆస్తమా వ్యాధిని కలిగించడంలో ప్రధాన పాత్ర కలిగి ఉండటం గమనించదగ్గ విషయం. ఆహారం వల్ల ఆస్తమా రావడం బహుకొద్దిమందిలోనే జరుగుతుంది. చాలా మందిలో ఆస్తమా జలుబుతో మొదలయ్యి తరువాత గొంతునొప్పి, గొంతులో నసగా ఉండడం, స్వరం మారడం జరుగుతుంది. దాని తరువాత దగ్గు, ఆయాసం, పిల్లికూతగా మారుతుంది. వీరిలో సాధారణంగా యాంటీబయాటిక్స్ గానీ, యాంటి హిస్టమిన్స్ గానీ పనిచేయవు. చలిగాలి పీల్చినపుడు గానీ, పొగ, గాఢమైన వాసన వల్ల గానీ వీరిలో దగ్గు ఎక్కువ అవుతుంది. రాత్రిళ్లు దగ్గు ఆయాసం ఎక్కువగా ఉండటం మూలాన వీరికి సరిగా నిద్ర పట్టదు. శ్వాస సరిగా అందక గాలికోసం నిద్ర నుండి లేచి కూర్చోవడం, ఫ్యాన్ ఎక్కువగా వేసుకోవటం, కిటికీ దగ్గర కూర్చోవడం చేస్తుంటారు. కొంతమందిలో నిద్రకు వెళ్లే ముందు ఈ లక్షణాలన్నీ లేకున్నా ఉదయం మూడు గంటల నుండి ఆరు గంటల మధ్య దగ్గు, ఆయాసం ఎక్కువై నిద్ర నుండి లేవాల్సి వస్తుంది. 24 గంటల్లో ఉదయం 3 నుండి 6 గంటల వరకు చలి అధికంగా ఉండటమే దీనికి కారణం. ఇలా రాత్రిళ్లు మాత్రమే ఆస్తమా ఉంటే దాన్ని నాక్టర్నల్ ఆస్తమా అంటారు.

వ్యాయామం చేస్తున్నప్పుడు లేదా ఆటలు ఆడుతున్నప్పుడు మాత్రమే కొద్దిమందిలో ఆస్తమా వస్తుంది. దీనిని ఎక్సర్‌సైజ్ ఇండ్యూస్డ్ ఆస్తమా అంటారు. మరికొద్ది మందిలో దగ్గు తప్పించి ఇక ఏ ఇతర లక్షణాలు కనిపించవు. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (పి.ఎఫ్.టి) వల్లనే వీరిలో ఆస్తమా వ్యాధిని నిర్ధారించవచ్చు. వీరికి కాఫ్ వేరియంట్ ఆస్తమా ఉన్నట్లుగా భావించాలి. అసిడిటీ, గ్యాస్ట్రిప్రాబ్లమ్ ఉన్నవారిలో కూడా ఆస్తమా వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వీరిలో మామూలు కంటే ఎక్కువ యాసిడ్ కడుపు నుండి గొంతులోకి వచ్చి, శ్వాసనాళాల్లోకి ప్రవేశించటం మూలాన ఉబ్బసం వస్తుంది. పనుల ఒత్తిడి ఎక్కువగా ఉన్నవారికి లేదా మానసిక ఆందోళన, ఒత్తిడిలాంటి మానసిక సమస్యలు ఉన్నవారికి కూడా ఆస్తమా వస్తుంది. ఇలాంటి వారికి కేవలం ఆస్తమా మందులు సరిపోవు. ఆస్తమా మందులతోపాటు సైకియాట్రి జబ్బులకు ఇచ్చే మందులు వాడితేనే వీరికి ఉపశమనం కలుగుతుంది.

## ఆస్తమా - చిన్నపిల్లలు

పుట్టిన వయస్సు నుండి ఏ వయస్సు వారికైనా ఈ వ్యాధి వస్తుంది. సాధారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ వ్యాధి ఉన్నట్లు తెలిసి ఆందోళనకు గురవుతుంటారు. ఇలాంటి పిల్లల్లో తరచూ జలుబు, దగ్గు, ఆయాసం



వస్తుంటాయి. తోటి పిల్లల వలె పరుగెత్తలేకపోవటం లేదా మెట్లు ఎక్కుతున్నప్పుడు కానీ ఆడుతున్నప్పుడు గానీ ఆయాసం వస్తుంటుంది. ఇలా తరచూ తమ పిల్లలకు దగ్గు, ఆయాసం వస్తున్నప్పుడు వీరిలో టీబి వ్యాధి సోకిందేమోనన్న అనుమానం కూడా రాకమానదు. కాకపోతే టీబీ వ్యాధి ఉన్నవారిలో దగ్గుతోపాటు జ్వరం రావడం, ఆకలి మందగించడం, సన్నబడటం, నీరసం, ఆటల్లో ఆసక్తి కనబరచకపోవడం కూడా ఉంటుంది. ఇవే కాక ఎక్స్‌రే లో ప్రైమరీ కాంప్లెక్స్ అంటే లింఫ్ గ్రంథులు, న్యుమోనియా కనబడతాయి. ఆస్తమా ఉన్నవారిలో సాధారణంగా ఎక్స్‌రే నార్మల్‌గా ఉంటుంది. కొంతమంది చిన్నపిల్లల్లో పాసివ్ స్మోకింగ్ మూలాన కూడా ఆస్తమా తరచూ వస్తుంటుంది. ఇంట్లోనే పొగతాగే వారి వల్ల చిన్నపిల్లలు ఇలాంటి వ్యాధులకు గురవుతారు. కొద్దిమంది తల్లిదండ్రులు తమకున్న ఆస్తమా తమ పిల్లలకు కూడా వస్తుందేమోనని ఆందోళన పడుతుంటారు. అయితే ఆస్తమా ఖచ్చితంగా పిల్లలకు వస్తుందని చెప్పలేం. వీరికి ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎన్ని ఉన్నాయో, రాకపోయే అవకాశాలు కూడా అన్నే ఉన్నాయి. కాబట్టి ఈ విషయం గురించి ఆందోళన పడాల్సిన అవసరం లేదు. నూటికి 90మంది పిల్లల్లో ఈ వ్యాధి 10 నుండి 12 సంవత్సరాలు వచ్చేసరికి దానంతట అదే తగ్గిపోతుంది. వ్యాధి పూర్తిగా తగ్గిపోయే వరకు మాత్రమే దానిని మందులతో అదుపులో ఉంచుకోవాలి.

## ఆస్తమా - ఆహారం

ఉబ్బస వ్యాధి ఉన్నవారు పాటించే ఆహార నియమాలు మరే ఇతర వ్యాధులున్న వారు కూడా పాటించకపోవచ్చు. దీనికి మనందరిలో ఉండే అపోహలే కారణం. ఆహారమే ప్రధానంగా ఉబ్బసం కలిగించడం చాలా అరుదు. 5 శాతం కంటే తక్కువ మందిలో ఇది చూస్తాం. కొన్ని రకాల సిట్రస్ జాతికి చెందిన బత్తాయి, నిమ్మ వంటి పండ్లు, చేపలు, గుడ్లు తెల్లసొన, పాలు, చాక్లెట్లు, వేరుశనగలు కొందరికి పడవు. అయితే చాలామంది చాలా రకాల ఆహార పదార్థాలకు పథ్యం పాటిస్తారు. ముఖ్యంగా తీపి, నూనె, పండ్లు, పులుపు, పెరుగు, టమాట తగ్గించటమో, మానేయడమో చేస్తుంటారు. అయితే వీరు ఇలా మానేసిన ఆహార పదార్థాల వల్ల ఆస్తమా వస్తుందో లేదో అని పరీక్షించుకోవడం అవసరం. పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నపుడు ఇలాంటి పదార్థాలు తీసుకొని ఆస్తమా లక్షణాలు వస్తున్నాయో లేదో చూసుకోవాలి. ఒకటికి రెండుసార్లు అలాగ చూసుకొని వ్యాధి లక్షణాలు వస్తున్నాయి అనిపించినప్పుడు ఆ ఆహారపదార్థాలు మానేస్తే మంచిది. సాధ్యమైనంత వరకు భయపడి ఆహార నియమాలు పాటించడం తగ్గించుకోవాలి. ముఖ్యంగా అన్ని రకాల పోషక పదార్థాలు అవసరమయ్యే చిన్నపిల్లల్లో ఖచ్చితంగా రుజువయితే తప్పించి ఆయా ఆహార పదార్థాలు మానేయాల్సిన అవసరం లేదు.

# అలర్జీనా... అశ్రద్ధ చేయవద్దు...

## నారాయణ హాస్పిటల్ ENT విభాగం లో ప్రత్యేక అలర్జీ క్లినిక్



నారాయణ హాస్పిటల్‌లో ప్రతి మంగళవారం ప్రత్యేక అలర్జీ క్లినిక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు తెలియజేశారు. ఈ క్లినిక్ ద్వారా ప్రతిరోజూ ENT స్పెషలిస్టులచే ఉచిత కన్సల్టేషన్ అందుబాటులో ఉంటుంది మరియు రూ॥2000/- ఖరీదైన స్కిన్‌ప్రిక్ పరీక్షను కేవలం రూ॥900/-లకే అందించడం జరుగుతుంది. అలర్జీ వ్యాధి గ్రస్తులుగా నిర్ధారణ అయిన వారికి లేదా వైద్యులు సూచించిన వారికి అలర్జీ పరీక్షలు (AEC, Total Serum IGE, Total Serum Bilirubin) రూ॥1500/- ఖరీదైనవి కేవలం రూ॥750/-లకే అందించడం జరుగుతుంది. అలర్జీ వ్యాధిని తగ్గించేదుకు ముక్కు ద్వారా చేసే ఇంజక్షన్, ఒక్క రోజు హాస్పిటల్ ఛార్జీలతో కలిపి కేవలం రూ॥ 600/-కే చేయడం జరుగుతుంది. అలర్జీ వ్యాధిగ్రస్తులు మరియు అలర్జీ వ్యాధి అనుమానితులు ఈ ప్రత్యేక అలర్జీ క్లినిక్ ద్వారా వైద్యచికిత్సలు పొందవలసినదిగా నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు తెలియజేశారు.

నారాయణ హాస్పిటల్ ENT విభాగాధిపతి డా॥ ఎస్. జనార్ధన్, ప్రొఫెసర్ డా॥ వి. కృష్ణచైతన్య గార్లు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా వివిధ రకాల అలర్జీలతో ఎక్కువ శాతం రోగులు హాస్పిటల్‌కు వస్తున్నారు. అందులో చాలా మందికి దీనిపై సరైన అవగాహన లేక అలర్జీ తీవ్రతరం చేసుకుని అనేక రకాల ఇతర వ్యాధులు ఉదాహరణకు ఆస్తమా వంటి జబ్బులకు గురవుతున్నారు. సహజంగా ముక్కు ద్వారా సమస్యలు, చర్మ సమస్యలు ఈ అలర్జీలకు ప్రధాన కారణం. అయితే ఈ అలర్జీలను ప్రత్యేక స్కిన్‌ప్రిక్ట్ టెస్ట్ (60 రకాల పరీక్షలు) ద్వారా అలర్జీ ఎందువలన వస్తుందో గుర్తించి, అందుకు సరైన వైద్య చికిత్సలతోపాటు నివారణోపాయాన్ని కనుగొనేందుకు నారాయణ హాస్పిటల్ ENT విభాగంలో ఈ ప్రత్యేక అలర్జీ క్లినిక్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ అలర్జీ క్లినిక్ ద్వారా వైద్య పరీక్షలే కాకుండా అందుకు అవసరమైన చికిత్సలు, ఇమ్యునోథెరపి తదితర ప్రక్రియలు అందుబాటులోకి తేవడం జరిగింది. అత్యంత ఖరీదైన ఈ వైద్య పరీక్షలు, వైద్య చికిత్సలు, అందుబాటులోకి తీసుకురావడం రోగులకు ఒక గొప్ప వరం ఈ సదుపాయాన్ని కల్పించిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు.

నారాయణ హాస్పిటల్ AGM Ch. భాస్కర్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఈ అలర్జీ క్లినిక్ ప్రతి మంగళవారం నారాయణ హాస్పిటల్ ఓ.పి విభాగంలోని నాల్గవ అంతస్తు నందు గల ENT విభాగంలో ఉదయం 11 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00గం॥ వరకు అందుబాటులో ఉంటుందని, ముందస్తు పేరు నమోదు మరియు ఇతర వివరముల కొరకు 7331170063 ఫోన్ నంబర్‌ను సంప్రదించవలెనని తెలిపారు.

నారాయణ
స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు

ప్రముఖ పిడియాట్రిక్ సర్జన్
డా॥ సాయి సుబ్రహ్మణ్యం గారి సేవలు
ఇక నుండి నారాయణ లో

- Neonatal Surgical Procedures
- Urological & Reconstructive Procedures
- Paediatric Surgical Oncological Conditions
- Laparoscopic & Thoracoscopic Procedures



డా॥ సాయి సుబ్రహ్మణ్యం
MS. M.Ch
చిన్నపిల్లల వ్యాధుల
శస్త్రచికిత్సా నిపుణులు

వివరములకు/అపాయింట్‌మెంట్ కొరకు:
9640100555, 7331170063

# మధుమేహులు ఉపవాసం చేయొచ్చా ?



ఉపవాసం చెయ్యటం బరువు ఎక్కువగా ఉన్నవారు తగ్గేందుకు దోహద పడటమే కాదు... ఒంట్లో గ్లూకోజు నిరోధకత తగ్గి, మధుమేహం బారినపడే అవకాశాలు తగ్గుతున్నాయని పరిశోధకులు గుర్తించారు. అలాగే అధిక రక్తపోటు, గుండె కొట్టుకునే వేగం, కొలెస్ట్రాల్ స్థాయిలూ తగ్గుతున్నాయని పరిశోధకులు గ్రహించారు. రోజులోనో, వారంలోనో అప్పుడప్పుడు... ఒక క్రమం ప్రకారం కొన్ని గంటలపాటు ఆహారం తీసుకోకుండా ఉపవాసం ఉండటం వల్ల (దీన్నే వైద్య పరిభాషలో ఇప్పుడు 'ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్' – ఐఎఫ్ అంటున్నారు.) శరీరంలో ఎన్నో మంచి మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అలాగే జబ్బులను తెచ్చిపెట్టే దుష్ప్రభావాలు తగ్గుతున్నాయని పరిశోధకులు ఇటీవలి కాలంలో నిర్ధారణకు వస్తున్నారు. అప్పుడప్పుడు చేసే ఉపవాసాల (ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్) వల్ల శరీరంలో ఎన్నో గుణాత్మకమైన మార్పులు వస్తున్నాయని నిర్ధారణకు వచ్చారు. మరి మధుమేహంతో బాధపడేవారు ఉపవాసం చేయొచ్చా?

మధుమేహం (డయాబెటిస్) అనేది ఒక ప్రత్యేకమైన దేహస్థితి. మధుమేహం ఉన్నవాళ్లు అంతా సక్రమంగానే తింటున్నా కూడా వాళ్లు తీసుకునే ఆహారం మొత్తాన్ని శరీరం పూర్తిగా వినియోగించుకునే పరిస్థితి ఉండదు. అందుకే మధుమేహాన్ని వైద్య పరిభాషలో 'ఆగ్యుమెంటెడ్ స్టార్వేషన్' అంటారు. పిండిపదార్థాలు వంటివన్నీ తీసుకుంటున్నా కూడా వీరిలో శరీరం ఎలాగోలా తంటాలుపడి కొవ్వు పదార్థాల నుంచే శక్తిని సమకూర్చుకోవాలని ప్రయత్నిస్తుంటుంది. ఈ స్థితిలో వీరు 3గంటల కంటే ఎక్కువ సమయం ఆహారం తీసుకోకుండా ఉంటే 'ఆగ్యుమెంటెడ్ స్టార్వేషన్ అనేది బాగా పెరుగుతుంది. ఇక 6గంటల కంటే ఎక్కువ సమయం ఆహారం తీసుకోకుండా ఉంటే శరీరం పూర్తిగా కొవ్వు పదార్థాల మీదే ఆధారపడటం ఆరంభిస్తుంది. ఈ క్రమంలో వీరి శరీరంలో ఎసిటోన్, ఎసిటాల్డిహైడ్, బీటా హైడ్రాక్సి బ్యుటిరేట్ అనే ఆమ్ల పదర్థాల స్థాయిలూ చాలా ఎక్కువైపోతాయి. వీటినే 'కీటోన్ బాడీస్' అంటారు.

శరీరంలో వీటి స్థాయులు పెరిగితే గుండె, ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటూ క్రమేపీ అవి విఫలమైపోతుంటాయి. అందుకే మధుమేహులకు ఏదైనా సర్జరీ వంటివి చేయాల్సివచ్చి, గంటల తరబడి ఆహారం ఇవ్వకూడని పరిస్థితి ఎదురైనా కూడా ఒకవైపు నుంచి గ్లూకోజు ఎక్కిస్తూ, మరోవైపు ఇన్సులిన్ ఇంజక్షన్‌లు ఇస్తారు. ఎప్పుడైనా సరే, మధుమేహులు గంటలతరబడి ఆహారానికి దూరంగా ఉండాల్సి వస్తే ఇలాంటి జాగ్రత్తలన్నీ అవసరం. కాబట్టి మధుమేహులు ఉపవాసం చెయ్యకుండా ఉండటం అవసరం. అయితే మధుమేహానికి ముందస్తు దశలో ఉన్న వారికి మాత్రం ఉపవాసం మంచే చేస్తోందని, దీనివల్ల వారు త్వరగా మధుమేహం బారినపడకుండా ఉంటున్నారని అధ్యయనాల్లో గుర్తించారు. కాబట్టి మధుమేహం లేనివారు, త్వరలో మధుమేహం వచ్చే అవకాశం ఉన్నవారు. అప్పుడప్పుడు ఒక క్రమపద్ధతిలో ఉపవాసం చెయ్యటం మంచిదని గుర్తించాలి.

# వ్యాధి నిరోధక శక్తి పెంచండి అలెర్జీకి దూరంగా ఉండండి



## అలెర్జీ అంటే ఏమిటి ? :

ఉన్నట్లుండి గొంతు గరమవుతుంది, మరుసటి రోజు ముక్కు నుండి నీరు రావటం ప్రారంభమై జలుబు చేస్తుంది. మరొకరికి హఠాత్తుగా కళ్లు ఎర్రబడి నీరు కారడం ప్రారంభమవుతుంది. మరొకరికి కారణం లేకుండా ఒళ్లు వెచ్చబడి ఆయాసంగా ఉంటుంది. శ్వాస వదిలేటప్పుడు పిల్లికూతల వంటి శబ్దం వస్తూ ఉంటుంది. ఇంకొకరికి హఠాత్తుగా కాళ్లు, చేతులు వేళ్ల మధ్య దురద ప్రారంభమవుతుంది. ఇవన్నీ ఒకే కారణం వల్ల వస్తాయి.... అదే అలర్జీ. ఏ మనిషిలోనైనా అలర్జీ కలిగించే పదార్థాలను అలర్జెన్స్ అంటారు.





డా॥ వి. కృష్ణచైతన్య
ప్రొఫెసర్
చెవి, ముక్కు మరియు గొంతు
వ్యాధుల చికిత్సా విభాగం

మానవ శరీరం ఒక అద్భుతం. శరీరంలో ఎలాంటి అన్యపదార్థాలు, క్రిములు వచ్చినా వాటిని ఎదుర్కొనే శక్తి దానికుటుంది. దీన్నే ఇమ్యునిటీ లేదా రోగనిరోధకశక్తి అంటాం. దీనివల్ల మన శరీరంలోనికి గాలి ద్వారా, నీటి ద్వారా, ఆహారం ద్వారా ఎలాంటి ప్రతికూల పదార్థాలు, బ్యాక్టీరియా, వైరస్, అన్యపదార్థాలు వచ్చినా తెల్ల రక్తకణాలు వాటితో పోరాడి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే కొంతమందిలో ఈ వ్యాధినిరోధక వ్యవస్థ ఇతరులకు ఎలాంటి హాని కలిగించని పదార్థాల వల్ల కూడా సున్నితంగా ప్రతిస్పందిస్తుంది. దీన్నే 'హైపర్ సెన్సిటివిటీ' లేదా అలర్జీ అంటారు. గాలిలో దుమ్ము, పుప్పొడి వంటివి ఉన్నపుడు ఒకటో, రెండో తుమ్ములు రావడం సహజం. అయితే అలర్జీతో బాధపడేవారికి ఇక అదేపనిగా వరసబెట్టి తుమ్ములు వస్తాయి. ఆ తర్వాత ముక్కు ఎరుపెక్కి, జలుబు చేసి, పల్చని నీరులా స్రవిస్తుంది. దాంతోపాటు కళ్లు ఎరుపెక్కి కళ్ల నుండి నీరుకాతుంటుంది. ఈ పరిస్థితిని 'అలర్జిక్ రైనైటిస్' అంటారు. దీనిని అశ్రద్ధ చేస్తే ముక్కు దిబ్బడ, గాలి సరిగా ఆడకపోవడం, గొంతులోనికి కళ్లె వస్తుండడం, ముఖం లోపలి భాగంలో నొప్పిగా ఉండటం, తలనొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. దీన్నే అలర్జిక్ సైనసైటిస్ అంటాం. క్రమంగా ఈ వ్యాధి గాలి గొట్టాలలోకి, ఊపిరితిత్తులకు సోకి పొడిదగ్గు, తర్వాత కళ్లెతో కూడిన దగ్గుగా మొదలవుతుంది. దాన్ని అలర్జిక్ బ్రాంకైటిస్ అంటాం. ఆయాసం, పిల్లికూతలు వంటి లక్షణాలు కనిపిస్తే అలర్జిక్ ఆస్తమా అంటాం.

కొన్ని పదార్థాలకి శరీరము పొందే తీవ్రమైన ప్రతిబంధిత చలనాన్ని రియాక్షన్ అంటాము. మనకి తెలియదు గానీ మనచుట్టూ ఉండే జంతువుల, పక్షుల ఈకలు, వెంట్రుక వాసనల ద్వారా కూడా అలెర్జీ వస్తుంది. అలాగే చెట్టు, చేమ వాటినుండి వచ్చే చిన్నచిన్న రేణువులను పోలెన్ అంటాము. ఈ పదార్థాలు ఇతరచోట్లకి వ్యాపించి ఆ వృక్ష జాతుల్ని మళ్లీ పుట్టించడం వాటిధ్యేయం... కానీ ఇవి ఆ ధ్యేయానికి చేరక మునుపే చేరకూడని మనుష్యుల ముక్కు, గొంతుక, కళ్లు, చర్మము వంటి వాటిని చేరుతాయి. ఈ శరీరముపై తనది కాని పదార్థం తనలో చేరిపుడు వికటిస్తుంది..... అంటే రియాక్ట్ అవుతుంది. అదే... అలర్జీ. ముక్కుదిబ్బడేసి జలుబు చేస్తే ఎలర్జిక్ రైనైటిస్ అంటాము. జ్వరం వస్తే హేఫీవర్ అంటాము. ఎన్నో ఇలాంటి చిన్నచిన్న రేణువులు ప్రకృతిలో ప్రయాణించి మనుష్యులకు వివిధ వ్యాధులను కలుగజేస్తున్నా.... ఈ పోలెన్ అనే పదార్థం ఎక్కువగా అలెర్జీని తీసుకువస్తుంది. కొన్ని ఆహారపదార్థాలు, కొన్ని జంతువుల స్పర్శ, దుమ్ము, ధూళి, కొన్ని మందులు, కొన్ని రసాయనాలు ఇలాంటి ఎలర్జీని కలుగజేస్తాయి. అలా అని అందరికీ ఇలాంటి అలెర్జీని తీసుకురాకపోవచ్చు. ఎందుకంటే ఎవరి శరీరంలో వ్యాధినిరోధకశక్తి చక్కగా ఉంటుందో వారికి ఈ వికటించడం తక్కువలో ఉంటుంది. కొందరికి శరీరతత్వము సున్నితమై ఉంటుంది. వాళ్లకి ఈ ఎలర్జీ సులభంగా వస్తుంది. అలాగే ఎలర్జీ, ఆస్తమా ఉన్నటువంటి వాళ్ల పిల్లలకి, ఈ సున్నితమైన శరీరతత్వము ఉన్న వారి పిల్లలకు ఈ స్థితి వస్తూ ఉంటుంది. దీనినే వంశపారంపర్యము అంటారు.

మన శరీరంలో వ్యాధినిరోధకశక్తి తక్కువగా ఉన్న సమయాల్లో అంటే తీవ్రజ్వరము వచ్చి తగ్గిన తర్వాత, ఆడపిల్లలు పెద్దమనిషి అయ్యే సమయంలోనూ, గర్భిణీ కాలంలోనూ, ఋతువులు మారే కాలంలోనూ, చాలా కాలం క్షయ, రక్తహీనత, షుగరు, ఉబ్బసము, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడే వారిలో ఈ ఎలర్జీ రావచ్చు.

## : లక్షణాలు :

ముక్కు చీదడం, ముక్కునుండి నీరు కారుతూ ఉండడం, ముక్కులోపల, గొంతులోపల, కళ్లలోపల దురదగా ఉండడం, చర్మముపై దద్దుర్లు రావడం, చర్మమంతా దురదగా ఉండడం, దగ్గు ఆయాసం రావడం.

## గుర్తించడం ఎలా ?

మొదట ఇది మామూలుగా వచ్చే జలుబు అనుకుంటారు. తరచూ వస్తుంటే డాక్టర్ దగ్గరికెళ్లి మందులు వాడుతారు.... అయినా తగ్గుతూ మళ్లీ వస్తూ వుంటుంది. పూర్తిగా నయం కాదు. చర్మం పరీక్షలు, రక్తపరీక్షలు ముఖ్యంగా స్కిన్‌ప్రిక్ టెస్ట్ ద్వారా తెలుస్తుంది.

## రక్షించుకోవడం ఎలా ?

ఎలర్జీని కలుగజేసే పరిసరాలని పదార్థాలని దూరంగా ఉంచడం, ఎలర్జీ లక్షణాలకు వైద్యులు సూచించిన మందులు వేసుకోవడం, శరీర సహజ వ్యాధినిరోధకశక్తిని పెంచుకోవడం, శీతలపానీయాలు, చల్లటి పదార్థాలను మానేయడం, దుమ్ము, ధూళి పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ఒకవేళ వెళ్లాల్సి వస్తే పరిశుభ్రమైన మాస్కు తప్పనిసరిగా ధరించడం, సరిపడని ఆహారపదార్థాలకు దూరంగా ఉండడం, దుప్పట్లు, దిండ్లు పరిశుభ్రంగా ఉంచుకోవడం, కాస్మొటిక్స్, స్ప్రేలు, పౌడర్లు, హెయిర్‌డైలు వాడే ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రతిరోజూ విధిగా శారీరక వ్యాయామం చేయాలి.


## ప్రశ్న - సమాధానం

**ప్ర : మా అమ్మ వయసు 58 సంవత్సరాలు. డెంగీ జ్వరం ఉన్నట్టు తేలింది. బొప్పాయి ఆకు రసం, పండ్లతో ప్లేట్‌లెట్లు పెరుగుతాయని కొందరు చెబుతున్నారు. ఇది నిజమేనా ? డెంగీని ఎప్పుడు ప్రమాదకరంగా భావించాలి ? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?**



డా॥ వి. మహేష్
అసోసియేట్ ప్రొఫెసర్
జనరల్ మెడిసిన్ విభాగం
నారాయణ హాస్పిటల్

జ : డెంగీ అనగానే మీలాగే అందరికీ ముందుగా ప్లేట్‌లెట్ కణాలే గుర్తుకొస్తాయి. డెంగీలో అసలు సమస్య ప్లేట్‌లెట్లు తగ్గడం కాదం. రక్తనాళాల్లోంచి ప్లాస్మాద్రవం లీకై రక్తం చిక్కబడటం. బొప్పాయి ఆకు రసంలోని రసాయనాలు కొంత వరకు ప్లేట్‌లెట్లు పెంచుతాయన్నట్టు కొన్ని పరిశోధనలలో తేలిన మాట నిజమే అయినా అవి డెంగీ చికిత్సకు సరిపడేంత స్థాయిలో లేవన్నది గుర్తించాలి. అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ గానీ కేంద్రప్రభుత్వం గానీ వీటిని సిఫారసు చేయటం లేదు. బొప్పాయి పండ్లు, కివీ, జామపండ్లు, కలబంద రసం వంటివీ డెంగీ తగ్గటానికి ఉపయోగపడవని తెలుసుకోవాలి. వీటి మీద ఆధారపడి చికిత్స తీసుకోకపోవడం సరికాదు. సమస్య తీవ్రంగా ఉన్నపుడు ఇలాంటి చిట్కాలు విపరీత పరిణామాలకు దారితీయొచ్చు. మన దగ్గర ప్లేట్‌లెట్ల విషయంలోనూ చాలా అపోహలున్నాయి. ప్లేట్‌లెట్లు ఏమాత్రం తగ్గినా బెంబేలెత్తిపోతుంటారు. డంగ్యూ జ్వరంలో వచ్చే సమస్యలు ఒక్క ప్లేట్‌లెట్స్‌ని బట్టి మాత్రమే కాకుండా B.P., P.C.V., COAGULATION PROFILE, SEPSIS MARKERS వంటి పరీక్షలను పట్టి అంచనావేయాల్సి ఉంటుంది. డెంగీ నూటికి 99% మందికి మామూలు జ్వరంగానే వచ్చిపోతుంటుంది. చాలా మందికి ఇది వచ్చినట్టయినా తెలియదు. ఒక్క శాతం మందిలోనే సమస్యాత్మకంగా మారుతుంది. వీరిని మాత్రమే ఆసుపత్రిలో చేర్చి, చికిత్స చేయాల్సి వస్తుంది. డెంగీ జ్వరంలో తొలి (ఫిబ్రైల్), విషమ (క్రిటికల్), ఉపశమన (రికవరీ)... ఇలా మూడు దశలుంటాయి. దాదాపు ఐదు రోజుల వరకు సాగే తొలిదశలో జ్వరం తీవ్రంగా ఉంటుంది. దీంతో కంగారు పడిపోయి, భయంతో ఆసుపత్రికి పరుగెడుతుంటారు. ఈ దశలో వాంతులు వంటి ఇతరత్రా లక్షణాలేవీ లేకపోతే ప్యారాసిట్‌మాల్ మాత్రలు తీసుకుంటే సరిపోతుంది. అసలు జాగ్రత్తగా ఉండాల్సింది జ్వరం తగ్గిన తర్వాత మొదలయ్యే విషమ దశలోనే. ఇది రెండు, మూడు రోజుల వరకు ఉంటుంది. రక్తం చిక్కబడటం, హిమోగ్లోబిన్ మోతాదులు ఎక్కువవడం, రక్తపోటు పడిపోవటం వంటివి తలెత్తేది ఇందులోనే. ఈ సమయంలో కొందరికి ప్లేట్‌లెట్ల సంఖ్య బాగా పడిపోవచ్చు. కొందరిలో లోపలి అవయవాల్లోకి రక్తస్రావం కావొచ్చు. అందువల్ల వాంతులు, కడుపునొప్పి, అస్థిరత, చికాకు, మగత, అపస్మారకం, చిగుళ్ల వంటి భాగాల నుంచి రక్తం రావటం, చర్మం మీద ఎర్రటి చుక్కల్లాంటి మచ్చలు, రక్తపోటు పడిపోవటం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం తాత్సారం చేయరాదు. ప్లేట్‌లెట్ల సంఖ్య లక్ష కన్నా తగ్గినపుడు, హిమోగ్లోబిన్ మోతాదు 20% కన్నా పెరిగినపుడు, రక్తం గడ్డకట్టే ప్రక్రియ దెబ్బతింటున్నపుడు జాగ్రత్త అవసరం. ఇలాంటి సమయంలో ఆసుపత్రిలో చేర్చి తగు చికిత్స చేయాల్సి ఉంటుంది. రక్తస్రావ లక్షణాలేవీ లేకపోతే ప్లేట్‌లెట్ల సంఖ్య 10వేలకు పడిపోయినా కంగారు పడాల్సిన పనిలేదు. అదే రక్తస్రావ సూచనలు కనిపిస్తుంటే ప్లేట్‌లెట్ల సంఖ్య 20వేలకు తగ్గినా ప్లేట్‌లెట్లు ఎక్కిస్తారు. అంతే తప్ప అందరికీ ప్లేట్‌లెట్లు ఎక్కించాల్సిన అవసరం లేదని తెలుసుకోవాలి. చాలా మంది పెద్దగా ఇబ్బందులేవీ లేకుండానే విషమ దశ నుంచి బయటపడతారు.



ఆ తర్వాత రెండు, మూడు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారు. అతి కొద్దిమందిలోనే డెంగీ తీవ్రరూపం (ఎక్స్‌పాండెడ్ డెంగీ) దాలుస్తుంది. వీరిలో కొందరిలో ఊపిరితిత్తులు, కాలేయం, క్లోమం, గుండె, మెదడు వంటి అవయవాలు దెబ్బతినొచ్చు. అంతే తప్ప డెంగీ అందరికీ ప్రమాదకరంగా పరిణమిస్తుందని అనుకోవటం పొరపాటు.

జ్వరం రాగానే కొందరు లీటర్ల కొద్దీ పండ్ల రసాలు తాగించటం చేస్తుంటారు. దీంతో రక్తంలో పొటాషియం మోతాదులు పెరిగి ఇతరత్రా సమస్యలు తలెత్తొచ్చు. వీటికి బదులు నీటిలో ఓఆర్ఎస్ పొడిని కలిపి తాగించటం మేలు.

తలనొప్పి, ఒంటినొప్పులు మొదలవ్వగానే కొందరు నొప్పి నివారణ మాత్రలు వేసుకుంటుంటారు. ఇది తగదు. జ్వరం తగ్గటానికి ప్యారాసిట్‌మాల్ మందు తీసుకుంటే చాలు.

**ప్ర : మా నాన్న వయసు 55 సంవత్సరాలు. ఇటీవల బాగా ఆయాసంతో బాధపడుతుంటే ఆసుపత్రికి తీసుకెళ్లాం. డాక్టర్లు పరీక్షలు చేసి ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డలున్నాయని చెప్పారు. అసలు ఇదేం సమస్య ? ఎందుకు వస్తుంది ? పరిష్కారమేంటి ? రాకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ? వివరంగా చెప్పగలరు.**



డా॥ ప్రసన్నపూర్ణ
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం

జ : మీ నాన్నగారికి వచ్చిన సమస్యను పల్మనరీ థ్రాంబో ఎంబాలిజమ్ అంటారు. ఊపిరితిత్తుల సమస్యగా కనిపించినా ఇది కాలి సిరల్లోంచి పుట్టుకురావడం గమనార్హం. మన శరీరంలోని చెడు రక్తమంతా సిరల ద్వారా ముందు గుండెకు, అక్కడ్నుంచి ఊపిరితిత్తులకు చేరుకుంటుంది. ఇలా ఊపిరితిత్తుల్లోకి చేరుకున్న రక్తం ఆక్సిజన్ నింపుకుని తిరిగి గుండెకు, అక్కడ్నుంచి ధమనుల ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా అవుతుంది. ఇదంతా నిరంతరం జరిగే ప్రక్రియ. కొందరికి కాళ్లల్లో... ముఖ్యంగా పిక్కలు, తొడల్లోని సిరల్లో చిన్నచిన్న రక్తం గడ్డలు ఏర్పడుతుంటాయి. రక్తప్రసరణ నెమ్మదించడం, రక్తనాళాల గోడ పొరలు దెబ్బతినటం, రక్తం చిక్కగా అవటం వంటివి వీటికి దారితీస్తుంటాయి. కాళ్లు, చేతులు కదలకుండా గంటలకొద్దీ ప్రయాణాలు చేసేవారికి, కూర్చునేవారికి వీటి ముప్పు ఎక్కువ. కాలి సిరల్లో ఏర్పడిన ఈ గడ్డలు కొన్నిసార్లు అక్కడ్నుంచి కదిలిపోవచ్చు. ఊపిరితిత్తులకు చేరుకొని, అక్కడి రక్తనాళాల్లో చిక్కుకుపోవచ్చు. దీంతో ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుంది. రక్తం ఆక్సిజన్‌ను నింపుకోకుండానే గుండెకు తిరిగి వచ్చేస్తుంది (షంట్). రక్తంలో తగినంత ఆక్సిజన్ లేకపోవటం వల్ల ఆయాసం తలెత్తుతుంది. ఊపిరితిత్తులు కుచించుకుపోయి ఛాతినొప్పి రావొచ్చు. ఈ రక్తం గడ్డలను అనుమానిస్తే డీ డైమర్ పరీక్ష చేస్తారు. గడ్డలేవైనా ఉంటే ఇందులో చూచాయిగా తెలుస్తుంది. సమస్య ఉన్నట్టు అనుమానం వస్తే ఎక్స్‌రే తీస్తారు. గడ్డలు చిన్నగా ఉంటే ఎక్స్‌రేలో కనిపించకపోవచ్చు. అప్పుడు ఊపిరితిత్తుల యాంజియోగ్రామ్ పరీక్ష చేస్తారు. సమస్య నిర్ధారణ అయితే అందుకు తగిన చికిత్సను వైద్యులు సూచిస్తారు. ఒకవేళ సమస్య తీవ్రంగా ఉంటే బాగా ఆయాసం వస్తుంటే యాంజియోప్లాస్టీ చేయాల్సి ఉంటుంది. ఇందులో తొడ దగ్గర్నుంచి చిన్న గొట్టం ద్వారా గడ్డ దగ్గరకు వెళ్లి ఎంజైమ్ ఇంజెక్షన్ ఇస్తారు. గడ్డ కరిగిపోతుంది. కాలి సిరల్లో రక్తం గడ్డలు ఏర్పడకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. కార్లలో, విమానాల్లో ప్రయాణం చేసేవారు మధ్యమధ్యలో లేచి అటూ ఇటూ నడవాలి. పిక్కల మీద, తొడల మీద ఎక్కువ ఒత్తిడి పడకుండా చూసుకోవాలి.



---

### నారాయణ హాస్పిటల్‌కు అందులోని వైద్యులకు

# వేన, వేల ధన్యవాదాలు...

### నా బిడ్డకు అద్భుతమైన సేవలందించారు...

– సయ్యద్ హబీబ్, సెల్ : 9398037195



నాపేరు సయ్యద్ హబీబ్ మాది నెల్లూరు నగరంలోని రంగనాయకులపేట ప్రాంతం. మా బాబు సయ్యద్ అబీద్ వయస్సు 5సంవత్సరాలు ప్రమాదవశాత్తు ఒంటిపై వేడినీళ్లు పడటంతో శరీరం 50 శాతానికి పైగా కాలిపోయింది, స్పృహ కోల్పోయాడు. వెంటనే మేము నగరంలోని పలు ప్రముఖ హాస్పిటల్స్‌కు తీసుకెళ్లాము. అయితే ఎవరూ హాస్పిటల్‌లో అడ్మిట్ చేసుకుని చికిత్స చేసేందుకు ముందుకు రాలేదు. మాకు ఏమిచేయాలో అర్థం కాలేదు. ఆ సమయంలో మా బంధువులు నారాయణ హాస్పిటల్‌కు తీసుకెళ్లమని సలహా ఇవ్వడంతో అర్థరాత్రి సమయంలో హుటాహుటిన నారాయణ హాస్పిటల్‌లోని ఎమర్జెన్సీ విభాగానికి తీసుకొచ్చాం. డాక్టర్లు వెంటనే మా బాబుని అడ్మిట్ చేసుకున్నారు. ఆ వెంటనే ప్లాస్టిక్ & రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్ డా॥ ఆర్. శ్రీలక్ష్మి గారు మా బాబుకి చికిత్సలు చేయడం ప్రారంభించారు.



డా॥ ఆర్. శ్రీలక్ష్మి
ప్లాస్టిక్ & రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్
ప్లాస్టిక్ సర్జరీ విభాగం

నేను నారాయణ హాస్పిటల్‌కు రావడం ఇదే మొదటిసారి గతంలో నేను చాలా హాస్పిటల్స్ చూశాను. అయితే ఒక డాక్టరు పేషంట్‌ను అంత జాగ్రత్తగా చూసుకోవడం ఇంతకు ముందు నేను ఎక్కడా చూడలేదు. డాక్టరు గారు మా బిడ్డను కన్న బిడ్డలాగా చూసుకున్నారు. హాస్పిటల్‌కు వచ్చే ముందు బాబు పరిస్థితి చూసి బ్రతుకుతాడో లేదో అన్న భయంతో ఉన్న మా కుటుంబానికి ధైర్యం చెప్పారు. సుమారు పదిహేను రోజులకు పైగా మా బాబుని కంటికి రెప్పలా కాపాడి, నయంచేసి మా బాబుకి పునర్జన్మను ప్రసాదించారు. ఆమెకు మా కుటుంబం జీవితాంతం ఋణపడి ఉంటుంది. అలాగే ఇక్కడి నర్సులు, ఇతర సిబ్బంది అందరూ చాలా బాగా చూసుకున్నారు. ఈ సందర్భంగా నేను నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నారాయణ
స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు

## ప్లాస్టిక్ & రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్ డా॥ ఆర్ శ్రీలక్ష్మీ గారి సేవలు ఇక నుండి నారాయణ లో

- Cosmetic Surgery
- Fat Grafting
- Hair Transplant
- Micro Vascular Surgery
- Maxillo Facial Injuries
- Hand trauma
- Brachial plexus injury
- Burns




డా॥ ఆర్ శ్రీలక్ష్మీ
MS. M.Ch
ప్లాస్టిక్ & రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్
VMMC, Safdarjung Hospital, New Delhi

వివరములకు/అపాయింట్‌మెంట్ కొరకు:
**9640100555, 7331170063**

నారాయణ
స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు

## గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్‌గా సుపరిచితులైన డా॥ ఎం.జి శ్రీనివాస్ గారి సేవలు ఇక నుండి నారాయణ లో

- ERCP for obstructive jaundice (gall stones, pancreas cancer).
- Endoscopic ultrasound for gall stones, pancreatitis, pancreatic cancer.
- Endoscopic surgery for chronic pancreatitis, pancreatic cyst, obstructive jaundice.
- Advanced endoscopic ultrasound guided treatment for variceal bleeding.
- Polypectomy
- Foreign body removal
- Blood vomiting and blood in stools
- Endoscopic treatment for hemorrhoids
- Stenting for esophageal, gastric, pancreatic, biliary, gall bladder & colonic malignancy.
- Screening for colon malignancy
- Endoscopic feeding tube for patients with stroke, head injuries, mouth and esophageal cancer.
- Acid or corrosive injury of GI tract



డా॥ ఎం.జి శ్రీనివాస్
M.D., D.M.
గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ & హెపటాలజిస్ట్

వివరములకు/అపాయింట్‌మెంట్ కొరకు:
**9640100555, 7331170063**

NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



ప్రఖ్యాత గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

నారాయణ
స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

### హాస్పిటల్‌లోని విభాగాలు

**సూపర్ స్పెషాలిటీలు**

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం
- పీడియాట్రిక్ సర్జరీ విభాగం

**స్పెషాలిటీలు**

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- ఫిజియో థెరపీ విభాగం
- అనస్థీషియా విభాగం

పడకలు : 1,668
ప్రత్యేక విభాగాలు : 27
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
అపరేషన్ థియేటర్లు : 25
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు